ప్రజాశక్తి

Vol. 2, no. 93

(Apr. 8, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 93

(Apr. 8, 1947)

Bejavāḍa, 1947

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 8—4—47 మంగళవారం [సంచిక 93

బెజవాడలో 144 సెక్షను

కమ్యూనిస్టులు జాతీయవారం జరపరాదట

బెజవాడ, ఏప్రియల్ 6

ఆంధ్ర కమ్యూనిస్టులు జాతీయ వారోత్సవాలు జరుపుతే శాంతిభద్రతలకు భంగం కలుగుతుందట. అందుచేత బెజవాడలో డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు 144 సెక్షన్ ప్రకటించి కమ్యూనిస్టులు జాతీయవారోత్సవాలు జరపరాదని బెజవాడ తాయింటుమాజిస్ట్రేటు ప్రకటనచేశారు.

జాతీయవారం 13 తో ముగిసినా, ఆ సెక్షన్ నెలరోజులు అమలులో వుంటుంది. ఊరేగింపుల పై నిషేధం వుంటుంది.

చిలి మునిసిపల్ ఎన్నికల్లో కమ్యూనిస్టుల విజయం

సాంటియాగో, ఏప్రియల్ 7

చిలి (దక్షిణ అమెరికా) లో నిన్న మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. కమ్యూనిస్టుపార్టీ అనేక విజయాలు సాధించింది. కొన్ని మునిసిపల్ కౌన్సిళ్ళలో కమ్యూనిస్టు సభ్యుల సంఖ్య మునుపటికన్నా రెండింతలయింది.

చిలిలో కమ్యూనిస్టుపార్టీ, తదితర ప్రజాపక్షాలు కలిసి ఉన్న కొయిలిషన్ ప్రభుత్వం ఉంది.

జలియన్ వాలాబాగ్ విప్లవజ్యోతి వెలిగించండి

మతకలహాలతో పోరాటం విచ్ఛిన్నంచేసే సామ్రాజ్యవాదుల కుట్రలు ఓడించండి

ఐక్య కార్యక్రమ ప్రాతిపదికపై కాంగ్రెసు లీగుతో రాజీకై ప్రయత్నించాలి

జాతీయ వారోత్సవ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

బొంబాయి, ఏప్రిల్ 6

కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్స్‌ఏజ్' జాతీయ వారోత్సవంపై ఇలా సంపాదకీయం వ్రాసింది:

భారతదేశ పరిస్థితులు శీఘ్రగతిని మార్పు చెందుతున్న సమయంలో ఈసారి జాతీయ వారం వచ్చింది. జలియన్‌వాలాబాగ్ హత్యాకాండలో మరణించిన యోధుల జ్ఞాపకార్థం, గౌరవార్థం జాతీయవారం జరుపుట సాంప్రదాయమైంది. భారతీయ ప్రజలపై జరుపబడిన ఆ అమానుషకృత్యాలకు మూలకంద మైనవిధానాన్ని అంతమొందించాలని జాతీయవారంలో ప్రతిసారీ జ్ఞప్తికి తెచ్చుతోంది. భారతీయ దాస్యాన్ని, దేశఅవమానాన్ని తుదముట్టించాలనే భారతీయుల దృఢనిశ్చయానికి జాతీయవారం ఒక చిహ్నం.

అమృతసర్ (జలియన్ వాలా బాగ్) హత్యాకాండరగుల్కొల్పిన స్వాతంత్ర్యాగ్ని ముందు, విదేశీ పరిపాలకులకుగూడ ఏలిక గుండెదడ పట్టుకొంది. భారతదేశ మూలమూలల్లా బ్రహ్మాండమైన ఉద్యమానికి అది దారి తీసింది. హిందూ - ముస్లిం సంయుక్త నాయకత్వం క్రింద ఆ ఉద్యమం విజృంభించింది. 1857 నాటి విప్లవ పరిస్థితులను పరిపాలకులకు జ్ఞప్తికితెచ్చేటట్లుచేసింది. హిందూ ముస్లిం ప్రజలిద్దరినీ లొంగదీయాలనే తలంపుతో పరిపాలకులు, దౌర్జన్యం సాగించారు, కాని ఇరుప్రజలకు శత్రువయినవరాయి వారికి వ్యతిరేకంగా బలోపేతమైన సంయుక్త సంఘటన ఏర్పడింది.

బ్రిటిష్‌వారిని అవమాన పరచారని, యెదురొడ్డి నిల్చారని వంకబెట్టి జనరల్ డయ్యర్ నిరాయుధులైన ప్రజలపై కాల్చాడు. స్త్రీలని పురుషులని, బాల బాలికలని భేదంలేకుండా, వధ గావించారు. పొట్టపై ప్రాకమని ఆజ్ఞాపించారు. ఈ ఘటనలు జర్గి ఇప్పటికి 26 ఏండ్లు దాటిపోయింది.

ఈ 26 ఏండ్లలో ఎంతోమార్పు జరిగింది. ఒకనాడు పొట్టపై ప్రాకిన ప్రజలే సగర్వంగా శక్తియుతంగా నిలబడ్డారు. జనరల్ డయ్యర్ అన్నయ్యలను — వీరు డయ్యర్ కంటె పోటుగాళ్ళు కూడా — 1948 జూన్ నాటికి ఇండియాను విడిచిపోతామని ప్రపంచానికి చెప్పుకొనేటట్లు చేశారు.

బ్రిటిషువాళ్ళు కాలవ్యవధికోసం చూస్తున్నారు. వాళ్ళు తమ మాట నిలబెట్టుకోరు — అని భారతీయులు గుర్తిస్తున్నారు. గతంలో బ్రిటిషువాళ్లుచేసిన వాగ్దానాలను వారు మరచిపోలేదు. సామ్రాజ్యవాదులు మనదేశంలో విధ్వంసక కార్యం ప్రారంభించి, రామింకా కొన్నాళ్లు ఇక్కడ తిష్టవేసుకోవాలని ప్లానులు వేస్తున్నట్లు కావలసినంత సాక్ష్యం వుంది.

సామ్రాజ్యవాదం యొక్క అంతిమ, నిస్సహాయ దశ

భారతదేశంనుంచి వెళ్ళిపోతామని ప్రకటించుటద్వారానే తాము కొంత కాలవ్యవధిని సంపాదించుకో గలుగుతామని సామ్రాజ్యవాదులు తలంచుటలోనే వారెంత నిస్సహాయ స్థితిలో వున్నారో, ప్రజాశక్తులెంత అభేద్యంగా వున్నాయో తెలియజేస్తుంది. తనకు మరణశాసనం వ్రాసుకుంటూ తద్వారా తన జీవితం పొడిగించుకోవాలని చూసే వ్యక్తి పరిస్థితి నిజంగానే చాలా ప్రమాదదశలో వుండియుండాలి.

సామ్రాజ్యవాదం చేసిన పాపాలకు భారతీయులు చేయబోయే ప్రాయశ్చిత్తాన్ని సాధ్యమైనంతవరకు తప్పించుకోవాలని, లేదా పొడిగించాలని సామ్రాజ్యవాయిదా వాదం ప్రయత్నించుతోంది. జలియన్‌వాలాబాగ్‌లో ఏ యోధులనైతే హత్యచేసిందో, ఆ యోధుల ఆశయానికే, నేడు సామ్రాజ్యవాదం తలవంచి భారతదేశాన్నుండి వెళ్ళిపోతామని 1947 ఫిబ్రవరిలో ప్రకటించవలసి వచ్చింది. కాని మార్చిలో, అదే సామ్రాజ్యవాదం ఆ జలియన్‌వాలాబాగ్ యోధుల ఆశయానికే దెబ్బకొట్టింది. అమృతసర్‌లోని జలియన్ వాలాబాగ్ వీరసాంప్రదాయాన్ని చెడగొట్టడానికి తన సాధ్యమైనదంతా చేసింది.

గత మాసంలో తిరిగి అమృతసర్‌లో విరివిగా హిందూ, ముస్లిం, సిక్కుల రక్తం — స్వాతంత్ర్య సంగ్రామంలో కాదు, అన్నదమ్ముల కలహంలో — ప్రవహించింది. 1919 జలియన్‌వాలా బాగ్ ఘటనలనాటి అమృతసర్ బయించుతుందా లేక మత కలహాలతో కూడిన ఈనాటి అమృతసర్ బయించుతుందా? అన్నదే ప్రశ్న.

దీనికి సమాధానం ప్రజలపైన, ముఖ్యంగా రాజకీయ పార్టీలపైన, ప్రతి సంవత్సరం జాతీయ వారం సల్పుతున్న దేశభక్తులపైన ఆధారపడివుంది.

1948 జూన్‌కూ ఇప్పటికీవున్న ఈ 15 మాసాల వ్యవధిలో సామ్రాజ్యవాదం చెల్లాచెదరయిన తన శక్తులను పోగుచేసుకొంటూంది. ప్రజాశక్తులలో చీలికతేప్రయత్నించుతోంది దాడి చేయడానికి అవసరమైన క్రొత్త స్థావరాలను సంపాదించుకుంటోంది. అనాటికి తన కనుకూలంగా పరిస్థితులు చక్కబడకపోతే తన అటకట్టుతుందని సామ్రాజ్యవాదానికి తెలుసు.

ఈక్లిష్టపరిస్థితిలో, ప్రజావిజయానికి మొట్టమొదట చేయవలసినపని సామ్రాజ్యవాదాన్ని తిరోగమన పంథాలో పెట్టడం. ప్రజల చేతుల లోకి చొరవ తీసుకోవడం.

పైప్రాయి కేవలం చట్టబద్ధుడుగా వుండాలని, కేంద్రప్రభుత్వం సంపూర్ణాధికారాలతో మంత్రివర్గంలా వ్యవహరించాలని కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ కోరికను అన్ని పార్టీలవారు, ప్రజలూ యావన్మందీ బలపరచాలి. రానున్న క్లిష్టదినాలలో, ప్రజాపక్షాల చేతులలోకి చొరవ వచ్చేట్లు చేస్తుంది ఈ కోరిక.

వర్కింగ్‌కమిటీకోరిక హిందువుల పెత్తనాన్ని బలపరచుతుందనే పొరపాటు అభిప్రాయంతో గనుక లీగు నాయకత్వం ఈ కోర్కెను అడ్డగించిన పక్షంలో అది బ్రిటిష్ సామ్రాజ్యవాదులవలలో పడుతుంది. హిందువులపైన, ముస్లిములపైన బ్రిటిషువాం పెత్తనాన్ని బలపరచుతుంది.

సామ్రాజ్యవాదుల ప్లానులలోబడి లీగుకు వ్యతిరేకంగా ఎత్తుగడవేసే ప్రస్తుతపంధాను కాంగ్రెసు నాయకత్వం మానుకుంటేతప్ప, సామ్రాజ్యవాదుల చేతులనుండి చొరవను లాక్కోలేమన్న విషయం స్పష్టం. లీగు కోరే పాకిస్తాన్‌కు ప్రత్యామ్నాయ సంబంధం విభజన కావాల బెదరింపు సామ్రాజ్యవాదుల వలలోకి లాక్కు వెళ్ళుతుంది. ఆ రాష్ట్రంలో సామ్రాజ్యవాదం రెచ్చగొట్టే కలహాలకు దోహదంచేస్తుంది.

సంపూర్ణమైనబాధ్యతాయుత ప్రభుత్వాన్ని అప్పగించమని కాంగ్రెసులీగులు తక్షణం కలుస్తాయా? కలిసి ప్రజాతంత్ర పద్ధతులపై ఇరువురంగీకరించిన రాజ్యాంగ చట్టాన్ని తయారుచేస్తాయా? అన్నదే ప్రస్తుత తక్షణ సమస్య. అలాకలిసేపక్షంలో, 1948 జూన్ నాటికిగాని, ఇంకా ముందుగాని, ఇండియా స్వాతంత్ర్యం పొందడానికి ఎవరూ అడ్డు పడలేరు.

సమిష్టి పోరాటానికి కార్యక్రమం

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ లీగ్‌తో సంప్రదించడానికి సూచన చేసింది. ఇది శుభసూచనయే. కాని ఇంతమాత్రంతో చాలదు. సమిష్టిపోరాటానికి విస్పష్టమైన షరతులతో కాంగ్రెసు తన సూచన లీయాలి; సామ్రాజ్యవాదాన్ని తిరోగమన పంథాలో పెట్టాలి; లీగ్ నాయకత్వాన్ని అపుడు రాజీ సూచనలకు ఆహ్వానించాలి. ఆ కార్యక్రమంలో సంక్షిప్తంగా ఇలా కోరాలి.

(1) కేంద్ర ప్రభుత్వం. పూర్తి బాధ్యతాయుత ప్రభుత్వంగా వ్యవహరించాలి.

(2) సామ్రాజ్యవాదంతో పోరాడాలంటే ఒగనొకా దేశం యొక్క బలం ఆదేశ ప్రజానీకంమీద ఆధారపడే వుంటుంది. అందుచేత కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర మంత్రివర్గాలు, ప్రజాసామాన్యం చేసిన ఆర్థిక హక్కులపై చేస్తున్న పోరాటాలను, జమీందారులకు వెట్టిబడి దారులకు వ్యతిరేకంగా సాగించుతున్న పోరాటాలను, అణచడం మానివేసి బలపరచాలి.

కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వాలూ ప్రబల ఆర్థిక పరిస్థితులను బాగు చేయడానికి ఒక కార్యక్రమం వేసుకోవాలి అలావేసుకొంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వెనుక, కాంగ్రెస్ లీగ్ పార్టీలవెనుకగ ప్రజాబలం అంతా కేంద్రీకరించబడి విలుస్తుంది అట్టి పరిస్థితులలో సామ్రాజ్యవాదం సవాల్ చేయ సాహసించలేదు.

(3) రాజ్యాంగ నిర్మాణసభలోకి సంస్థాన ప్రజా ప్రతినిధులేరావాలి, సంస్థానాధీశులచే నియమింపబడినవారు రాకూడదని కాంగ్రెస్ లీగ్ పార్టీలు కోరాలి

(4) బ్రిటిష్ సేనలను ఉపసంహరించుకోమనాలి. బ్రిటిష్ పరిశ్రమలను స్వాధీనపరచుకోవాలి.

(5) ఇరుపక్షరూ అంగీకరించిన రాజ్యాంగాన్ని-భారతదేశానికి యావత్తుకూ సంపూర్ణ ప్రజాతంత్రాన్నిచ్చే స్వతంత్ర రాజ్యాంగాన్ని, సమోజన వోటింగ్ పద్ధతిపై ఎన్నుకొనబడే రాజ్యాంగాన్ని - తయారుచేయాలి.

(6) పాకిస్తాన్ సమస్యను, ఆ యా నేషనల్ యూనిట్‌ల (జాతీయ ప్రాంతాల) లోని సమోటనులందరూ స్వేచ్ఛాపూర్వకంగా వోటుచేయుట ద్వారా తేల్చుకోవచ్చును.

(7) అన్ని జాతీయ ప్రాంతాలలోను (నేషనల్ యూనిట్సులోను) ఒకే విధమైన అభివృద్ధి కల్గేటందుకుగాను అంగీకృతమైన ప్రణాళికననుసరించిఆర్థికాభివృద్ధి గావించాలి.

(8) బ్రిటిషువాళ్ళు ఇండియాను వదలిపెట్టకచో వారిపై పోరాడటానికి ఇరుపక్షాలూ అంగీకరించాలి.

ఈ ప్రాతిపదికపై ఐక్యత సాధించటానికి కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా ఆలోచించాలి. లీగ్ నాయకత్వం ఈ షరతులను తిరస్కరించవచ్చు కాని అప్పుడు కాంగ్రెసుకు ఒక నిర్దిష్టమైన కార్యక్రమం ఉంటుంది. ముస్లిం ప్రజాసామాన్యంలోకి వెళ్ళి తమ చిత్తశుద్ధిని రుజువుచేసుకోడానికి అవకాశం ఉంటుంది.

దైనందిన పోరాటాలలో ప్రజా సామాన్యాన్ని బలపరచుటద్వారా, తన వెనుకగల ప్రజాసామాన్యాన్ని పూర్తిగా సమీకరించుట ద్వారా, పైన చెప్పిన ప్రజాతంత్ర మార్గ ప్రాతిపదికపై లీగుతో రాజీకి సుముఖత చూపుటద్వారా కాంగ్రెసు సామ్రాజ్యవాదానికి స్వస్తి చెప్పగలదు. అంతఃకలహాలను రెచ్చగొట్టి తన పెత్తనాన్ని నిలబెట్టుకోవాలని చూస్తున్న సామ్రాజ్యవాదపు ఆటలను శాశ్వతముగా మార్చి మే కాంగ్రెసు అరికట్టగలదు.

కాంగ్రెసు - లీగులు ఏకమై 1919 నాటి జలియన్‌వాలాబాగ్ విప్లవజ్యోతిని తిరిగి వెలిగించండి. మతకలహాలద్వారా ఆ జ్యోతిని ఆర్పజూచుచున్న సామ్రాజ్యవాదుల కుట్రను భగ్నపరచండి కాంగ్రెసు - లీగు పార్టీలు రెండూ ఏకమైతే నిజంగానే 1948 జూన్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి భరత వాక్యం పలుకగలదు.


కురు పాండవుల గాథ మరచిపోకూడదు

మతకలహాలపై గాంధీజీ సలహా

దేశం నలుమూలలా జాతీయ దినోత్సవాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6

జాతీయవారం ప్రథమదినంనాడు గాంధీజీ ప్రార్థనానంతరసభలో వుపన్యసిస్తూ ఇలా చెప్పారు:



"దేశంలోవున్న పరస్పరద్వేషం, ప్రతీకారవాంఛ నాహృదయాన్ని బాధపెడుతున్నాయి. సోదరులమధ్య యుద్ధంసర్వనాశకరం. కురు-పాండవుల యుద్ధంలో ఆ గాథ తెల్పడానికి మిగిలినవారు ఏడుగురే అనేసంగతి గుర్తుపెట్టుకోండి"

జాతీయవారం ప్రథమ దినంనాడు గాంధీజీ ఒకరోజు ఉపవాసం ప్రారంభించారు.

విభజన తొలగడంవలన స్వాతంత్ర్యం రాబోదు

జాతీయవారోత్సవంలో కృపలానీ ఉపన్యాసం

న్యూఢిల్లీ, ఏప్రియల్ 6

భంగీ కాలనీలో తెలా వందనోత్సవంలో కాంగ్రెస్ అధ్యక్షులు కృపలానీ జాతీయ వారోత్సవాన్ని ప్రారంభించారు. ఆ సమావేశానికి పండిట్ నెహ్రూ, ఆజాద్, అరుణా అసఫాలీలు కూడా వచ్చారు. జెండాయొక్క ప్రాముఖ్యతను గురించి చెబుతూ కృపలానీ ఇల్లా చెప్పారు:

"బ్రిటిష్‌వాళ్ళు వెళ్ళిపోయినంతమాత్రాన స్వతంత్రం వచ్చినట్లుకాదు. స్వతంత్రానికొక అర్థంకి తీరినట్లవుతుంది. అంతే. రాష్ట్ర ప్రభుత్వాలనీ, కేంద్ర ప్రభుత్వాన్నీ ఏర్పరచినంత మాత్రాన స్వతంత్రంవచ్చినట్లుకాదు. పెట్టుబడిదారులు, దోపిడీదారులూ లేని సమాజాన్ని 7 లక్షల గ్రామాలకు తీసుకుపోగలిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు."

మద్రాసు నగరంలో

నేడు మద్రాసు నగరంలో అనేక ప్రాంతాలలో జాతీయ వారోత్సవాలు జరిగినాయి. జెండావందనాలు, మాలు సమకుప్రదర్శనాలు జరిగాయి. రాష్ట్రమంత్రులుకూడా ఉత్సవాలలో పాల్గొన్నారు.

ప్రజలలోకి వెళ్ళి పనిచేయాలి

పంజాబు సోషలిస్టుపార్టీ పిలుపు

లాహోరు, ఏప్రియల్ 6

పంజాబు సోషలిస్టుపార్టీ ఏప్రియల్ 6 తో ప్రారంభమయ్యే జాతీయవారంలో పార్టీవారి పోగుచేయాలని పిలుపునిచ్చింది.

"ఈ వారంలో సోషలిస్టులయినవారంతా ఇళ్ళువదలి ప్రజలలోకి వెళ్ళాలి. మహారాజులు, నవాబులు, సంస్థానాధీశులచేతులనుండి అధికారం ప్రజానీకంచేతులలోకి వచ్చేటట్లు కృషి చేయాలి.

"పంజాబు సమస్య భారతదేశసమస్య అయిపోయింది. భ్రాతృయుద్ధాన్నివర్గయుద్ధం లోనికి మార్చడంలోనే ప్రపంచ క్షేమం ఆధారపడి వుంది."

Microfilmed from photocopy

1947 ఏప్రియల్ 8 : మంగళవారం

ఏలూరులో పోలీసురాజ్యం

ఆంధ్రరాష్ట్రంలో ఏ పట్టణంలోనూ జరగనంతగా ఏలూరులో పోలీసులరాజ్యం సాగుతోంది. నిర్బంధ ప్రయోగంతో స్థానికాధికార్లు పోలీసులతో సంపూర్ణంగా సహకరిస్తున్నారు. పౌరహక్కులను హరిస్తూ మార్చి సామ్రాజ్యవాద దండనీతిలోని ప్రతిసెక్షనూ, ఏలైతేనేమంచి ఏలూరుప్రజల నెత్తిపైతాండవిస్తోంది.

ప్రజలచే ఎన్నుకోబడిన మంత్రులపాలనలో కొద్దిపాటి పౌరహక్కులనుకూడా ప్రజలు నోచుకోలేకపోవడం గత డిసెంబరు నెలనుండీ ప్రారంభమైంది. అంటే ఇప్పటికి [illegible]

అనారోగ్యంగానున్న డిటెన్యూకి సరియైన చికిత్స లేదు

బెజవాడ, ఏప్రిల్ 6

కామ్రేడ్ కొరపాటి పట్టాభిరామయ్య వెల్లూరు జెయిలులో డిటెయిను చేయబడినప్పటినుండి కండ్లజబ్బుతో బాధపడుతున్నారు.

రెండుమాసాలకు పూర్వం కామ్రేడ్ కొరపాటిని మద్రాసు కన్ను హాస్పిటలుకు చికిత్స నిమిత్తం పంపించారు. మార్చి 19వ తేదీని వారిని కన్ను హాస్పిటలునుండి మద్రాసు పెనిటెన్షియరీకి మార్చేరు.

కామ్రేడ్ కొరపాటికి కండ్లవ్యాధితగ్గలేదు సరిగదా, నానాటా అధికమవుతూంది. కన్ను కొలికినుండి నల్లగుడ్డువరకు యెరుపు కండ పెరిగింది. గుడ్డులోపల భరించరాని బాధ (పెరిటియం) కొలికినుండి గుడ్డుపై పెరిగినపొర అధికంగావుంది.

ఈ స్థితిలో నున్న కామ్రేడ్ కొరపాటిని కంటి హాస్పిటలునుండి పెనిటెన్షియరీకి మార్చేరు. త్వరలో తిరిగి వెల్లూరు తీసుకుపోతామని చెప్పుతున్నారట.

కామ్రేడ్ కొరపాటికి కండ్లవ్యాధితోపాటు శారీరకంగా చాల నీరసస్థితిలో వున్నాడని వారు వ్రాసినజాబువల్ల తెలుస్తోంది.

ఈ స్థితిలో నున్న వారి ఆరోగ్యాన్ని గురించి తెలుసుకోవలెననే ఆతురతతో వారి బంధువులు, మిత్రులు వ్రాసేజాబులు కొన్ని మనిపూవి యివ్వడం, మరికొన్ని అసలే యివ్వకపోవడం జరుగుతూందని కూడా తెలుస్తూంది. [illegible]

ప్రజారక్షణ చట్టం రద్దుచేయాలి

[illegible]

దివితాలూకా కూలీసంఘ ప్రతినిధుల సభ

[illegible]

నిడుమోలు సభ

[illegible]

ఉయ్యూరు షుగర్‌మిల్‌తో రైతులకుజరిగే అన్యాయం

చెరుకు వేయడానికి పర్మిట్లు కొనుక్కోవాలి
తూకంలో టన్నుకు 40 పౌ॥ తగ్గించి వేస్తున్నారు

గన్నవరం, ఏప్రిల్ 6

గన్నవరం తాలూకా రైతుసంఘ కార్యదర్శి ఏ. వెంకటేశ్వరరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

గత కాంగ్రెసు మంత్రివర్గ కాలంలో [illegible]

రొంపేరు భూములను స్థానిక పేదరైతులకే సాగుకివ్వాలి

లంచగొండుల, భూస్వాముల, విచ్ఛిన్నకుల కుట్రల నెదుర్కోడానికి కమిటీల ఏర్పాట్లు

రొంపేరు రైతుమహాసభలో తీర్మానాలు

[illegible]

అమలాపురంతాలూకా రైతు ప్రతినిధులసభ

ఏప్రిల్ 16 విలసవిల్లిలో

[illegible]

తణుకు తాలూకా మాజీ సైనికుల సభ

తణుకులో ఏప్రియల్ 10వ

[illegible]

జిన్నూరు కొనుగోలుసంఘం కార్యనిర్వహణలో అవినీతి

మిల్లు యజమాని సాయంతో పెచ్చుబియ్యం లెక్కచూపకుండా అపహరించే ప్రయత్నం

పాలకొల్లు, ఏప్రిల్ 4

శ్రీ భూపతిరాజు లక్ష్మీనరసరాజుగారిలా వ్రాస్తున్నారు:

పశ్చిమ గోదావరిజిల్లా జిన్నూరు కొనుగోలు ఉత్పత్తిదారుల సహకార సంఘం ఒక లక్ష రూపాయల పెట్టుబడితో రిజిష్టరయింది. 1300 మంది షేరుదార్లు చేరారు. [illegible]

బత్తెకై బెజవాడ రైల్వే కార్మికుల ఆందోళన

జనరల్ మానేజరువద్దకు రాయబారం

[illegible]

ఆహార కమిటీ అధ్యక్షుని అవకతవకలు

[illegible]

ఇనుము పంపకంలో పిన్నాపత్యుని అక్రమం

[illegible]

కార్మికులపై రెడ్డిగారి కుట్రలు

బెజవాడ, ఏప్రిల్ 4

చుండూరు వెంకటరెడ్డిగారు యీనెల 1వ తేదీని తన మిల్లులోని కార్మికులందరిని సమావేశపర్చి తాను చాలాధర్మదాతననీ, పేదలకు అన్యాయం చేసేవాడినికాదనీ, ఆత్మస్తుతి ప్రారంభించారు. కార్మికులను మోసపుచ్చి, తాను సంతకాలు చేయించుకున్న విషయం (మార్చి 29 ప్రజాశక్తిలో ప్రకటింపబడింది) ఎందుకు ప్రజాశక్తిలో ప్రకటించారని దబాయించారు. తన దిద్దాదాపుస్తకాలు పోయినందువల్ల సంతకాలు చేయించుకున్నానని చెప్పి, ఆ కాగితాలను చించివేసి ఆ చించిన వాటిని కార్మికులు ఉపయోగించుకుంటారేమోనన్న భయంలో దాచిపెట్టుకున్నారు [illegible]

కార్మికునిపై దౌర్జన్యం

తుంపాత క్షమాపణ

ఆంధ్ర పేపరు మిల్లులో

[illegible]

శారదాచట్టానికి శ్రీ భార్గవా తెచ్చిన సవరణబిల్లును బలపరచాలి

రాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలి ప్రకటన

బెజవాడ, ఏప్రిల్ 6

ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ అధ్యక్షురాలు డా. కొమర్రాజు అచ్చమాంబగారు కేంద్రశాసనసభలో శారదా చట్టానికి శ్రీ భార్గవా తెచ్చిన సవరణ బిల్లును ప్రజాసంఘాలన్నీ బలపరచి చట్టం చేయించాలని ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

శారదా చట్టం అమలులోకి వచ్చి 17 ఏండ్లు అయినప్పటికి, 14 ఏండ్ల [illegible]

పెడన బోర్డు కార్మికులకు అన్యాయం

కార్మికుల విజయం

పెడన, ఏప్రిల్ 3

పెడనలో పంచాయితీబోర్డు కార్మికులే [illegible]

ఏలూరు హెల్తాఫీసరు అక్రమ నిర్ణయం

[illegible]

సిగర్ కార్మికుల విచారణకమిటీ హామీ

[illegible]

ఇండియా – ఇండొనీషియా

ఆర్థిక సంబంధాలు అన్వేషించడానికై

ఇండొనీషియను రాయబారసంఘం వస్తుంది

న్యూఢిల్లీ, ఏప్రియల్ 6

ఇండొనీషియన్ రిపబ్లిక్కు ప్రధాని మల్తాన్ షరీర్ పత్రికా ప్రతినిధితో మాట్లాడుతూ ఇండొనీషియాకు - ఇండియాకూ మధ్య పరస్పర వ్యాపార సంబంధాలు కుదుర్చుకొనేటందుకై త్వరలోనే ఇండొనీషియను రాయబారసంఘం వస్తుందని చెప్పారు.

ఈ విషయమై ఆయన పండిట్ నెహ్రూతోనూ, ప్రభుత్వోద్యోగులతోనూ ప్రాథమిక సంభాషణలు జరిపారు.

భారతదేశానికి బియ్యం పంపడాన్ని గురించి చెబుతూ ఇండియానుండి విరుదు మోటారు ట్రక్కులు వచ్చేవరకే ధాన్యం ఎగుమతిచేయగల అవకాశం మించిపోయిందనీ, ఏప్రియల్ నెలనుండీ ధాన్యపు ఎగుమతులు చురుకుగా సాగించగలమనీ చెప్పారు.

ఇండొనీషియా మంత్రి కాజిర్ నాయకత్వాన 12గురు ప్రతినిధుల ప్రత్యేక విమానంలో బొంబాయి, మద్రాసు రాష్ట్రాలలో పందారం చేయడానికి నేడు బయలుదేరారు. వీరు రాష్ట్రాలలో ఆహార పరిస్థితులను ఆహార సంపర్కంవిద్దరికీ గమనించి ధాన్యపురవాణాల విషయం ఆలోచిస్తారు.

ఫ్రాన్సులో

జెకొరాయబారి హత్య

పారిస్, ఏప్రిల్ 6

ఫ్రాన్సులోని జెకోస్లోవేకియా రాయబారి గత్వారాత్రి హత్య చేయబడ్డాడు. పారిస్‌లో ధనికవర్గాలు నివసించే ప్రదేశంలో, ఒక సందులో యీ హత్య జరిగింది. అతని శేబులో 68 వేల ఫ్రాంకులు చెక్కు చెదరకుండా వున్నాయి. దానినిబట్టి ఇది రాజకీయ హత్య అని స్పష్టమవుతూంది.

ఫ్రాన్సు, జెకోస్లోవేకియా ప్రభుత్వాలు ఇటీవలనే సాంస్కృతిక, స్నేహపు ఒడంబడిక కుదుర్చుకున్నాయి. కాని, జెకోస్లోవేకియావంటి ప్రజాతంత్ర దేశాలతో ఫ్రాన్సు పొత్తు కలిగివుండడం ఫ్రెంచి పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద వర్గాలకు నచ్చడంలేదు. గతరాత్రి దారుణ హత్యకు ఈ వర్గాలే ముఖ్య కారకులని అనుకుంటున్నారు.

ఫ్రెంచి ఫాసిస్టుల సంస్థ అయిన "ముసుగు మనుష్యుల సంఘం" ఈ మధ్య రహస్యంగా మిలిటరీ తరిఫీదు ప్రారంభించినట్లు కూడా వదంతులు బయలుదేరాయి.

అమెరికాతో భుజంకలిపి

ఫ్రాన్సు నిలవాలట

డీగాల్ హితబోధ

ఫ్రాస్బర్గ్, ఏప్రిల్ 6

ఫ్రాన్సుకు విముంత అవాంఛ కలదు కంటున్న డిగాల్ రేపు ఇక్కడ ఒక రాజకీయ ఉపన్యాసం చేయబోతున్నాడు. కలాపన్ యుద్ధంలో చనిపోయిన 6 వేలమంది అమెరికా సైనికుల స్మారకచిహ్నాన్ని ఈవేళ ఆవిష్కరిస్తూ, రేపటి ఉపన్యాసానికి మచ్చు చూపించాడు. ఈనాడు ఒక కొత్త రకం ఓరంకుశత్వం బయలుదేరిందనీ, దానిని అమెరికా ఫ్రాన్సులు కలిసి ఎదుర్కోవాలనీ, ట్రూమన్ బాటకు తాళంవేశాడు. ఇలా జరగడం తానుమని తాను అద్భుతంగా చెప్పగలడు.

"అమెరికా, ఫ్రాన్సులు సమానసిద్ధాంతాలననుసరించి సాగిపోతున్నాయి. ఈ రెండు దేశాలకూ ఒకనాటితో అపాయం ఏర్పడింది. అందువల్ల విడి త్రెండచడు. ప్రపంచంలో న్యాయాన్ని, స్వాతంత్ర్యాన్ని నమ్మకు, ఎక్కడ రంగంలోనికి ఫ్రాన్సు, అమెరికాలు, వాటితోబాటు మిగతదేశాలు సముంటిగిస్తూవచ్చాయి" అని ఈ సామ్రాజ్యవాది ధర్మపన్నాలు పలికాడు. ఈ సందర్భంలో డిగాల్, అమెరికా సర్వసేనాధిపతి జనరల్ హోవర్‌కు అభినందన కలిపిన సందేశంలో ఇలా అన్నాడు: "నిన్నటి, ఈనాటి, రేపటి ఈ అమెరికాసేనలకు జోహారులు."

కమ్యూనిస్టుల నిరసన

డిగాల్ ప్రచారానికి అవకాశం ఇవ్వగల ఈ వేళటి తంతుకు ధనసహాయం చేయడానికి స్ట్రాస్బర్గు మునిసిపాలిటీలోని కమ్యూనిస్టు సభ్యులు నిరాకరించారు. తమ నిరాకరణను సూచిస్తూ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో నుంచి లేచిపోయారు.

మిత్రరాజ్యాలపై

దెబ్బతీయడమే

ట్రూమన్ ఆశయం

యుగోస్లావియా

కమ్యూనిస్టు పత్రిక వ్యాఖ్య

బెల్‌గ్రేడ్, ఏప్రియల్ 6

అమెరికా డెమొక్రటిక్ పార్టీ సమావేశంలో మొన్న ట్రూమన్ చేసిన ఉపన్యాసాన్ని, యుగోస్లావియా కమ్యూనిస్టు పత్రిక 'బోర్బా' ఈవేళ ఖండించింది.

"అమెరికా దురాక్రమణ విధానాన్ని అనుసరించ నిశ్చయించింది. అని ట్రూమన్, అధికారరీత్యా, బాహాటంగా ప్రకటించాడు. ప్రధానంగా ఇది మిత్రరాజ్యాలపై దెబ్బ తీయడానికే ఉద్దేశింపబడింది.

"అంతర్జాతీయ సద్భావాన్ని, సహకారాన్ని నాశనం చేయడానికి పూనుకున్న, కరుడుగట్టిన సామ్రాజ్యవాదుల భావాలనే ట్రూమన్ వెలిబుచ్చారు."

బ్రిటిష్ లేబరు ప్రభుత్వ

విధానంపై మరోదెబ్బ

కోఆపరేటివ్ పార్టీసభలో

బలమయిన ప్రాతికూల్యం

లండన్, ఏప్రిల్ 6

బ్రిటిష్ లేబరు ఉద్యమానికి చెందిన 'కోఆపరేటివ్ పార్టీ' వార్షిక మహాసభలో, నిన్న నాయంత్రం 'నిర్బంధ సైనిక సమీకరణబిల్లు' చర్చకు వచ్చింది.

అయుదవిసర్జనను గురించి మిత్రరాజ్య సమితిలో నిర్ణయం తేలేవరకు ఆ బిల్లును లేబరు ప్రభుత్వం ఆపివుంచాలని ఒకతీర్మానం ప్రతిపాదింపబడింది. మొన్నపార్లమెంటులో ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన లేబరు సభ్యులు చాలమంది, ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు. తీర్మానం ఓడిపోయేలా చేయడానికి లేబరు ప్రభుత్వం, రక్షణశాఖమంత్రి అలెగ్జాండర్‌ను పంపింది.

తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అలెగ్జాండర్ సన్న తీవ్రంగా మాట్లాడాడు.

"మిత్రరాజ్యసమితి ఎంత గౌరవము, విశ్వాసాల్తో ప్రభుత్వ ఈదేశానికి తీసికోదు. దానిని బలపరచడం చేయడానికి మాశక్తిసంత టినీ వినియోగిస్తామని హామీ ఇస్తున్నాను." అనిచెప్పి ఈ తీర్మానాన్ని ఎవ్వరూ బలపర్చకూడదన్నాడు. "ఇది, నాజానికి ప్రభుత్వంపట్ల విశ్వాసరాహిత్య తీర్మానం. ఇలాంటి తీర్మానాలు న్యాయమైతే లేబరు ప్రభుత్వం రాజీనామా ఇవ్వవలసి వస్తుంది" అని బెదిరించాడు.

తరువాత తీర్మానం వోటుకు పెట్టబడింది. తీర్మానాన్ని వ్యతిరేకించడం లేదు. లేబరు పార్టీ నాయకులు నమ్ముతున్న అలెగ్జాండర్ బెదిరించినప్పటికీ 22,85,000 సభ్యులకు ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధులు తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు. వ్యతిరేకంగా 38,26,000 సభ్యుల ప్రతినిధులు వోటుచేశారు.

లేబరు ప్రభుత్వ విధానంపట్ల వ్యతిరేకత లేబరు ఉద్యమంలో ఎలా వ్యాపిస్తుందో తెలపడానికి ఇది ఒక నిదర్శనం.

జిన్నా - వైస్రాయి

సంభాషణలు

సోమవారంనాడు మూడవమారు

సంభాషణ

న్యూఢిల్లీ, ఏప్రియలు 7

నిన్నటిరోజున వైస్రాయి యింట విందు కుడిచిన తర్వాత ముస్లింలీగ్ నాయకుడు జనాబ్ జిన్నా వైస్రాయితో చర్చలు చేశారు.

ఆయన నేడు, మరి రెండురోజులపాటు వరుసగా వైస్రాయితో చర్చలు సాగిస్తారు.

జయప్రకాశ్

ఆంధ్రదేశ సంచారం

13వ తారీఖున బెజవాడకు

బెజవాడ, ఏప్రిల్ 6

సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జయప్రకాశనారాయణ 13వ తేదీన బెజవాడ వస్తున్నారు. 7వ తేదీ మొదలు 17వ తేదీ వరకు ఆంధ్రజిల్లాలో పర్యటన చేస్తారు.

7వ తేదీ విశాఖపట్టణం చేరుకుంటారు.

సివిల్‌సర్వీస్‌రద్దుపై

బ్రిటిష్ ప్రకటన

ఈనెలలో వెలువడుతుందట

లండన్, ఏప్రియల్ 6

సివిల్ సర్వీస్ ఉద్యోగులు ఇంతవరకు ఇండియామంత్రి స్వంత అధికారంక్రింద ఉన్నారు. వారిపై తనకున్న అధికారాన్ని రద్దుచేసి వేస్తామని బ్రిటన్ ఎన్నాళ్ళనుంచో చెబుతూనే ఉంది.

బ్రిటిష్ రాయబారులు ఇండియాకువచ్చి వప్పుడు ఈవిషయమై నిర్ణయించారు. ఈనెలలో ఏప్రియల్ 17 తర్వాత పార్లమెంటు సమావేశమైనప్పుడు వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని రాయిటర్ తెలుపుతున్నాడు. లారెన్సు స్వయంగా ప్రభువుల సభలో ఈ ప్రకటన చేస్తాడట.

ప్రధాని అట్లీ ఈ విషయం తీవ్రంగా ఆలోచిస్తున్నాడనికూడా రాయిటర్ చెబుతున్నాడు. ఎలాగో బ్రిటిష్‌ప్రభుత్వం దాని సద్భావంతో అన్నీ చేసివేస్తున్నట్టుగావార్తలు వదేపదే తెలసినవే అయినా పంపించడం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు మామూలేనని అందరికీ తెలుసు.

అఖిలాఫ్రికా

ట్రేడ్‌యూనియన్

సమావేశం

పారిస్, ఏప్రిల్ 6

ఏప్రిల్ పదవ తేదీని అఖిలాఫ్రికా ట్రేడ్ యూనియన్ల సమావేశం, డాకర్ (పడమటి ఆఫ్రికాతీరంపై నుండి)లో జరుగుతుంది. ఆఫ్రికా చరిత్రలో ఇలాంటి సమావేశం జరగడం ఇదే మొదటిసారి. ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ అధ్వర్యాన ఈ సమావేశం జరుగుతుంది.

ఆఫ్రికాలోని 20లక్షల ట్రేడ్‌యూనియన్ సభ్యుల తరఫున 50 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారు. సామ్రాజ్యవాద పాలకులు అనుసరిస్తున్న నిర్బంధవిధానాల ఫలిత...ప్రతినిధులు రావడానికి అవకాశాలు లేవు.

ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి, పలుదేశ వ్యవహార నిపుణుడూ అయిన లూయీ సైలంట్, సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ప్రపంచ ఫెడరేషన్ వారి ప్రతినిధులుగా మార్సెల్ (సోవియటు), వాల్టర్ సిట్రెన్ (బ్రిటను) కూడా పాల్గొంటారు.

ఆఫ్రికాలో కార్మికుల స్థిగతులను పరిశీలించడానికి ప్రపంచ ఫెడరేషన్ ఒక సంఘాన్ని నియమించింది. గతమార్చినెల నుండీ ఆసంఘం ఆఫ్రికాలో సంచారంచేస్తున్నది. ఆసంఘం తయారుచేసిన రిపోర్టునుకూడా సమావేశంలో చర్చిస్తారని ప్రపంచ ఫెడరేషన్ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

అవనిగడ్డ సబ్‌జైలులో

నిరశనవ్రతం

కార్మికనాయకుని

అరెస్టు

బెజవాడ, ఏప్రిల్ 6

కొత్తగూడెం (నైజాం) బొగ్గు కార్మికుల నాయకులైన పి. చలపతిరావుగారిని నిన్న ఉదయం నైజాం పోలీసులు బ్రిటిష్ పోలీసులసహాయంతో బెజవాడలో అరెస్టుచేసి బేడీలువేసి తీసుకుపోయారు.

స్వాతంత్ర్యం వచ్చేసింది

కరంషాద్‌లో పటేల్ ఉపన్యాసం

కరంషాద్, (కైరా జిల్లా) ఏప్రిల్ 6

నేడు తాత్కాలిక ప్రభుత్వ హోంశాఖ సభ్యుడు సర్దార్ పటేల్ తన జన్మస్థానమైన కరంషాద్ (కైరా జిల్లా) నగరంలో ఒక బాలికా విద్యాలయాన్ని ప్రారంభించారు. నగరవాసులు పటేల్ చిత్రం చెక్కిన 72 తులాల బంగారు పాత్రను ఆయనకు బహుమతి ఇచ్చారు. విద్యాలయాన్ని ప్రారంభిస్తూ పటేల్ ఈ విధంగా ఉపన్యసించారు:

"బ్రిటిష్‌వాళ్లు వరిసెల చూసిన పక్షుల్లా పారిపోయ్యారు. మనకు బహు సులువుగా స్వాతంత్ర్యం వచ్చేసింది. స్వతంత్ర భారతదేశం అనంత సమస్యలను ఏ విధంగా పరిష్కోగలదా యని ప్రపంచం యెదురు చూస్తూంది.

"ముస్లిముల వ్యవహారాలు కనిపెడుతూండండి. వాళ్ళు పల్లెటూళ్ళ వర్గకలహం తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ధనిక వర్గాన్ని బ్రిటన్ సృష్టించింది. బ్రిటన్‌తో వాళ్ళు పోతారు. దాసిన భావాలు మరల తలఎత్తకుండా దేశాన్ని బాగుపరచవలసిన విధి యువకులది."

సర్దార్ పటేల్ కరంషాద్‌నుండి అనంద్ అనేగ్రామానికి వచ్చారు. అక్కడ వ్యవసాయ విద్యాలయానికి ప్రారంభోత్సవంచేసి ఈ విధంగా ఉపన్యసించారు.

"దేశపునర్నిర్మాణానికి ప్రజలు పూనుకొంటే తప్ప ఇంతసునాయాసంగా అప్రయత్నంగా ప్రశాంతంగా చేతచిక్కిన స్వాతంత్ర్యం లాభకారికాజాలదు. పైగా దేశం యొక్క అస్థిరస్థితి తల్లక్రిందులైపోతుంది. యుద్ధం వలన పల్లెటి జీవితం భగ్నమయింది. మనం దానిని పునరుజ్జీవితం చేయాలి.

"దాస్యపు చీకటిలోంచి ఒక్క మారు స్వాతంత్ర్యపు వెలుగులోకి రాగానే ప్రజల కళ్ళు బిగాళ్ళన్నాయి. అందగారంలో పడి తన్నుకొంటూ ప్రజలు ఒకరినొకరు చంపుకొంటున్నారు. గుజరాతులో అటువంటిది లేనందుకు సంతోషం."

వ్యవసాయ విద్యాలయానికి కీర్తిశేషుడైన బప్పిలాల్ పేరుపెట్టారు. ఆయన తండ్రి అమృతలాల్‌శేఠ్ విద్యాలయ స్థాపనకు 5 లక్షలు యిచ్చారు.

ఉపాధ్యాయుల సమ్మె

బీహార్‌లో ముగిసింది

విద్యాశాఖ మంత్రి వాగ్దానాలు

పాట్నా, ఏప్రిల్ 6

గవర్నమెంటు అధికారంలో లేనికాలేజీల 6 జిల్లాల ఉపాధ్యాయులు మార్చి 20 నుండి సాగిస్తున్న సమ్మెను సలుపుదలచేస్తూ కాలేజీ ఉపాధ్యాయుల సమ్మెకమిటీ ప్రకటన చేసింది. బీహార్ విద్యాశాఖమంత్రి బదరీనాధ వర్మయిచ్చిన హామీపై, ఆయనకోరిన ప్రకారం సమ్మెను సలుపుతూన్నట్లు వారు ప్రకటించారు. వారు కోరినకోరికలపై విచారణకు ప్రభుత్వానికి సలహాలివ్వడానికి ఒక కమిటీని వేస్తామనీ, ఆ కమిటీలో ఉపాధ్యాయుల పక్షానికి పాత్రులయిన వారినే వేస్తామనీ, కమిటీని త్వరలోనే నియమించి, త్వరలోనే రిపోర్టు తీసుకుంటామనీ ఆయన హామీ యిచ్చారు.

గవర్నమెంటుకాలాలలో ఉపాధ్యాయుల కిచ్చేజీతాలవీక్కే తమకుకూడాయివ్వాలనేది ఈ ఉపాధ్యాయుల ప్రధానమైన కోరిక

అవనిగడ్డ, ఏప్రియల్ 6

8.4.47న దివి తాలూకా పల్లిపాలెం కాపురస్తుడైన కామ్రేడు ...న పోలీసులు వారు వేణుగోపాలస్వామి గ్రామకాపురస్తులు ...వారిని సర్కిల్ ఇన్‌స్పెక్టరు, 337 నెం. గలిగిన హెడ్‌కానిస్టేబుల్ అబ్దుల్ ఖాన్, మరిద్దరూ సుందరయ్య, కోనేరు రంగారావు ఎక్కడవున్నారో చెప్పమని, వాళ్ళ ఇష్టంవచ్చినట్లు లాఠీలతో కొట్టినారు. బూటుకాళ్ళతో తన్నినారు. చాలా ప్రమాదమైన దెబ్బలు తగిలినట్లు డాక్టరుకూడా సర్టిఫికెటు ఇచ్చారు. తీసుకువచ్చి జైలులో వుంచినారు. రెండవ రోజున బయిలుకుకూడా లేవలేకపోయినాడు. ఇంతకు 6 రోజులకు పూర్వము, కోడూరు నుండి అల్లు భూషయ్యగారిని ప్రమాదమైన దెబ్బలుకొట్టి తీసుకువచ్చి జైలులో పెట్టినారు. రిజర్వుపోలీసుల, దాష్టీకం జరిగిన ఉద్యోగస్తుల యీ చర్యలకు నిరసన తెలుపుతూ, క్రింది ఉద్యోగస్తులపైన తగుచర్య తీసుకొనేంతవరకు నిరాహారదీక్ష బూనెదమని 6వ తారీఖు నుండి అవనిగడ్డసబ్‌జైలులో యున్న రాజకీయ ఖైదీలు అన్నముతినుట మానివేసినారు.

ఖైదీల నిరశనవ్రతం

నేడు ముగించారు

కన్ననూరు ఖైదీలకు

మాధవమీనన్ వాగ్దానం

కన్ననూరు, ఏప్రిల్ 6

కన్ననూరు జైలులో నిరశనవ్రతం చేస్తూన్న 150 మంది ఖైదీలు, డిటెన్యూలు మద్రాసు జైళ్ళమంత్రి కె. మాధవమీనన్ గారిచ్చిన వాగ్దానంమీద నేడు నిరశనవ్రతం ముగించారు.

33 మంది మిలిటరీ ఖైదీలు మార్చి 28 నుండి, 100 మంది ...వున్న ఖైదీలు ఏప్రియలు 3 నుండి 14 మంది డిటెన్యూలు నేటి ఉదయంనుండి నిరశనవ్రతం చేస్తున్నారు. న్యాయమైన ఖైదీల కోరికలను ప్రభుత్వం తీర్చటానికి ప్రయత్నిస్తుందని మంత్రిగారు మాట ఇచ్చారు.

సమ్మెనే సాగిస్తాం

బెస్టుకంపెనీ కార్మికుల నిర్ణయం

బొంబాయి, ఏప్రియల్ 6

బొంబాయి ఎలక్ట్రిక్ సప్లయి అండ్ ట్రాన్స్‌పోర్టుకంపెనీ (బెస్టు) కార్మికుల యూనియను పదిహేనురోజులుగా సాగిస్తున్నది. ఈవేళ రహస్యపు బాలెట్‌ద్వారా కార్మికుల అభిప్రాయాన్ని తెలుసుకొని సమ్మెను ఇంకా సాగించడానికే నిర్ణయించారు.

ప్రభుత్వం అడ్డునిలిచేటను నియమించింది గనక సమ్మె మానివేయాలనే విషయం మీద బాలెట్ తీసుకోబడింది. కంపెనీ కార్మికులు 8 వేలమందిలో 6186 మంది సమ్మె సాగించాలని చెప్పారు. 28 మంది మాత్రం సమ్మెమానాలన్నారు. మిగిలినవారు సమ్మె కాలంలో నగరం విడిచిపోవడంచేత వోటు చేయలేదు.

పనినడిచేటట్లు చూస్తామని

కార్మికమంత్రి బెదగింపు

కార్మికుల నిర్ణయం విన్నతర్వాత కార్మిక మంత్రి (బొంబాయి) గుల్జారీలాల్ నందా విచారణకర్త రవ నడిపి సాగిస్తాడనీ, ప్రధాని ఖేర్ బొంబాయిరాగానే బస్సులు, ట్రాములు నడిచేటట్లు చేస్తామని బెదిరించారు.

కార్మికుల సమ్మెఫలితంగా 16 రోజులనుండి బొంబాయిలో ట్రాములు నడవడం లేదు.

Edited, Printed & Published by Katragadda Rajagopala Rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE